RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 14 ఆదివారం సంపుటి : 28 సంచిక : 169



2లో

## ఎమ్మెల్యే కందులను పరామర్శించిన మంత్రి డోలా

# శిలాఫలకాలపై మంత్రి సీరియస్

- ప్రభుత్వం మారి నెల రోజు లైన.. పథకాల పేరు కుడా మార్చారా
- తక్షణమే శిలా ఫలకాలు మార్చండి



అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి ప్రభుత్వ వైద్యశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయస్వామి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టికను,రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వం మారి నెలరోజులైనా అధికారుల తీరు మారలేదని మండిపడ్డారు. పొదిలి ప్రభుత్వ వైద్యశాల నిర్వహణ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాన్పులు లేవు, రక్త నిల్వల కోసం ఏర్పాట్లు సరిగా లేవు, చిన్నపాటి వైద్యానికి కుడా ఒంగొలుకు రెఫర్ చేస్తున్నారని, రాత్రిపూట డాక్టర్లు ఉండటంలేదని ఆరోపణలు ఉన్నాయని వాటిని ప్రక్షాళన చేసి లొలోపాల ను సరిదిద్దుతామన్నారు.ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమానికి అధిక ప్రాదాన్యత నిస్తుందని, మా ప్రభుత్వం ఉద్యోగులకు స్నేహ హస్తం అందిస్తుందని ఉద్యోగులకు రావలసిన

2లో

# పలకల పరిశ్రమకు

## పూర్వ వైభవం తీసుకురావాలి

- మంత్రి డోలా ను కోరిన బీజేపీ నాయకులు కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని మార్కాపురం విచ్చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పరామర్శించేందుకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఇంటికి వచ్చిన సందర్భంగా మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ పివి కృష్ణారావు, ఇతర నాయకులు ఆయనను కలిశారు. మార్కాపురం లో ఎన్నో వేల మంది కార్మికులు, వ్యాపారస్తులు పలకల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని, పలకల పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్లో విద్యార్థులకు ఇస్తున్న విద్యా దీవెన కిట్లలో మార్కాపురంలో తయారవుతున్న పలకలను ఎగ్జామ్ ప్యాడు లను ఉండేలాగా ప్రభుత్వం జీవో తీసుకురావాలని మంత్రిని కోరారు. అలాగే పాఠశాలల బీసీ ఎస్సీ విద్యార్థులకు శాశ్విత హాస్టల్ భవనాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొంతల కృష్ణ, దేవి శెట్టి చంద్రశేఖర్, పైడిమర్రి రామచంద్ర, ఏవి సుబ్బారావు, శానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడిపిలోకి వైఎస్సార్సీపి కార్పోరేటర్



అగ్ని న్యూస్,ఒంగోలు: నగర పాలక సంస్థ పరిధిలోని పేర్నమిట్ట గ్రామానికి చెందిన కార్పోరేటర్ తెల్ల చంద్రశేఖర్ టీడిపి కండువా కప్పుకున్నారు. తెల్ల చంద్రశేఖర్ కు టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు టీడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# జిల్లా ఎస్పీ గా దామోదర్



అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రకాశం జిల్లా ఎస్పీ గా ఎఆర్ దామోదర్ ను నియమించారు. దామోదర్ గతంలో శిక్షణ డిఎస్పీ గా మార్కాపురం కేంద్రంగా పని చేశారు. శిక్షణ కాలంలో ఆయన పనితీరు తో మంచి అధికారిగా గుర్తింపు పొందారు.అనంతరం ఇక్కడ నుంచి తిరుపతి కి వెళ్ళారు. మార్కాపురం డివిజన్ పై దామోదర్ కు అవగాహన ఉండడం వల్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన విజయం సాధిస్తారని ప్రజలు భావిస్తున్నారు.

## ఎమ్మెల్యే కందులను పరామర్శించిన మంత్రి డోలా

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని మార్కాపురం లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంతి తీసుకోవాలి అని, పూర్తిగా నయం అయ్యాకనే బయటకు రావాలని సూచించారు. కందులను కలిసిన వారిలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఉన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగుపెట్టాలని వారు ఆకాంక్షించారు. మంత్రి మార్కాపురం వచ్చిన సందర్భంగా టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, తాళ్ళపల్లి సత్యనారాయణ తదితరులు స్వాగతం పలికారు.

## శిలాఫలకాలపై మంత్రి సీరియస్

**మొదటి పేజి తరువాయి**

వన్ని ఇస్తామని తెలిపారు.వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.వైద్యశాలను సందర్శించిన మంత్రికి పొదిలి టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

## కమనీయంగా చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం





అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం శనివారం కమనీయంగా జరిగింది. స్వామి అమ్మవార్లను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉభయ దాతలుగా యక్కలి శ్రీనివాసులు,రాజ్యలక్ష్మి, మక్కెళ్ళ సుబ్రహ్మణ్యం పద్మావతి, అమర రాఘవేంద్ర లక్ష్మి సుప్రియ దంపతులు పాల్గొన్నారు. శాంతి కల్యాణం ఏర్పాట్లను ఈ.వో గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

# కంభం సర్కిల్ కి ఉన్నతాధికారుల ప్రశంసలు

### - వరుస చోరీలకు చెక్ పెట్టిన పోలీసులు



అగ్ని న్యూస్, బేస్తవారిపేట: ఈ మధ్యకాలంలో బేస్తవారిపేట – ఒంగోలు రోడ్డులో గల రైతు భరోసా కేంద్రంలో చోరీ, రైతులకు సంబంధించిన బోర్ల కేబుల్, శంకర్ రెడ్డి కాలేజీ కి సంబంధించిన ఫినిషింగ్ వైర్, బోర్ రాగి వైర్, 1.20.000 ఖరీదు చేసే టీవీ,పూసలపాడు బస్టాండ్ సమీపంలో వెలుగొండ నిర్వాసితుల కొరకు నిర్మిస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇనుప గేట్ల పైపులు 12 ఎం ఎం ఒక టన్ను స్లాబ్ రాడ్లు దొంగిలించిన ముద్దాయిలను కంభం సీఐ రామ కోటయ్య, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావులు అదుపులోకి తీసుకున్నారు. అనతి కాలంలో 7 కేసులలో పురోగతి సాధించి, ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు లక్షల 90 వేల. రూ. విలువగల వస్తువులను కంభం సీఐ, బేస్తవారిపేట ఎస్సైలు రికవరీ చేశారు.వరుస చోరీలకు పాల్పడుతున్న వారిని మార్కాపురం డి ఎస్.పి ఆదేశాలతో కంభం సీఐ ఆధ్వర్యంలో బేస్తవారిపేట ఎస్సై తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా కేసులు చేదించినందుకు ఉన్నతాధికారులు ప్రశంసించగా,స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ సురేష్



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: దోర్నాల మండలంలోని వివిధ ఆశ్రమ పాఠశాలలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ సురేష్ శనివారం తనిఖీ చేశారు.పెద్ద దోర్నాల మండలంలోని చింతల,కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధిలోని పెద్ద దోర్నాల ,ఐనముక్కల, కొర్రప్రోలు, చింతల ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నందలి విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నందు పరిశుభ్రత పరిశీలించి అధ్యాపకులకు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనారోగ్య లక్షణాలు ఉన్నచో వెంటనే ఆరోగ్య సిబ్బందికి కానీ వైద్యాధికారులకు కానీ తెలియ చేయాలని ఆయన అన్నారు. వైద్య సిబ్బంది తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. పాఠశాలలో పెండింగ్ ఉన్న సికిల్ సెల్ అనిమియ పరీక్షలు 100 శాతం పూర్తి చేసి అలాగే ఆన్ లైన్ కూడా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలలోని వంటశాలలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చింతల, కొర్రప్రోలు వైద్యాధికారులు డాక్టర్.యం.యాగ్నిక్, డాక్టర్.ఆర్.సాయి ప్రశాంతి, ఏ.శంకర్ రెడ్డి, డాక్టర్. టి. లక్ష్మీ నారాయణ, పి.హెచ్.యన్ పి. సూర్య కుమారి, సూపర్ వైజర్ కే.పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## మహాకూటమి గెలుపుతో దోర్నాల నుండి తిరుపతికి పాదయాత్ర ప్రారంభించిన అభిమాని



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మహాకూటమి గెలుపుతో దోర్నాల నుండి తిరుపతి కి పాదయాత్ర ను పెద్ద దోర్నాల కు చెందిన దాసరి వెంకటేశ్వర్లు శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ మండల నాయకులు. దాసరి వెంకటేష్ కు పూలమాలవేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి వెంకటేష్ మాట్లాడుతూ కూటమి గెలు పొందడంతో తిరుపతికి పాదయాత్ర చేపడతానని ఆయన తెలిపారు.సుమారు 350 కిలోమీటర్లు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోమండ ల టిడిపి అధ్యక్షులు ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, రావి కింది సుబ్బరత్నం, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస యాదవ్, జనసేన నాయకులు కమ్మ వెంకటేశ్వర్లు (పెద్ద పండు), బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పాదయాత్రను జయప్రదం చేశారు.

## పాఠశాల స్థాయి, భాషా బోధకుల సమస్యలను పరిష్కరించాలి




**- పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర కుమార్**

అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల స్థాయిలోని, భాషా బోధకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తున్నట్లు పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర కుమార్ తెలిపారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ సంపత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి ఇంటర్ వరకు బోధనా మాధ్యమంగా ప్రాంతీయ భాషలను ఎంచుకునే అవకాశం కల్పిస్తూ సీబీఎస్ఈ ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని, ఈ విధానంతో విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీసి గుణాత్మక విద్యను అందించవచ్చని తెలిపారు. జిపిఎస్ గెజిట్ విడుదల చేయడం దారుణం అని దానిని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ ను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జీవో నెంబర్ 117ను రద్దు చేసి గతంలో లాగా మూడు నాలుగు ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేయాలని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ప్రభుత్వం సీబీఎస్సీ విధానం పై పున: సమీక్ష చేసి సీబీఎస్సీ కొనసాగించేటట్లయితే సీబీఎస్సీ పాఠశాలల్లో హిందీ తప్పనిసరి చేయాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా డీఈవో పూల్ లో మగ్గిపోతున్న భాషా పండితులకు వన్ టైం సెటిల్మెంట్ గా తక్షణ పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం కూడా కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తిని 1:40 గా నిర్దేశించి విద్యార్థుల సంఖ్య 300 దాటితే రెండవ హిందీ పోస్ట్ మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్కూల్ అసిస్టెంట్ నియామకపు అర్హతలతోనే ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు కల్పించాలని, సీబీఎస్ఈ అమలులో లేని పాఠశాలల్లో ప్రవేశపెట్టిన హిందూ కోర్స్ బి పాఠ్య పుస్తకాన్ని తొలగించి ఏపీ ఎస్ ఎస్ సి ఈ ఆర్ టి వారి చే తొమ్మిది పది తరగతుల వారికి హిందీ వాచకాలు రూపొందించి ప్రాథమికోన్నత పాఠశాలలను పునరుద్ధరించి తెలుగు హిందీ ఉర్దూ భాషా పండితుల పోస్టులను కేటాయించాలని రాష్ట్రంలో పండిత శిక్షణ ఓరియంటల్ కళాశాలను పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టి సీబీఎస్ఈ, ఐ బి సిలబస్ లను ఉపసంహరించు కోవాలని తీర్మానించారు.

## తిరుపతి ఎస్పీ గా సుబ్బరాయుడు - ఏపీలో 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ



అగ్ని న్యూస్, అమరావతి:

రాష్ట్రంలో ఐపీఎస్ అధికారుల బదిలీ జరిగింది. సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ మేరకుశనివారం ఉత్తర్వులు జారీ చేశారు.తిరుపతి ఎస్పీ గా తెలంగాణ క్యాడర్ ఎస్పీ సుబ్బరాయుడు ని నియమించారు. ఈయన గతంలో ప్రకాశం జిల్లా మార్కాపురం ఓయస్డీ గా పనిచేశారు.ఏలూరు ఎస్పీ గానూ, గతంలో చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ డిఎస్పీ గా పనిచేశారు.శ్రీకాకుళం ఎస్పీగా కేవీ మహేశ్వర్‌రెడ్డి,విజయనగరం ఎస్పీగా వకుల్ జిందాల్,అనకాపల్లి జిల్లా ఎస్పీ గా ఎం.దీపిక,సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న,పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి,కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్,గుంటూరు జిల్లా ఎస్పీగా ఎస్.సతీశ్‌కుమార్,అల్లూరి జిల్లాఎస్పీగా అమిత్ బర్దార్,విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా తుహిన్ సిన్హా, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ ఆస్మీ,తూర్పుగోదావరిజిల్లా ఎస్పీగా డి.నరసింహ కిషోర్, అన్నమయ్య జిల్లా ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు ని నియమించారు. కోనసీమ జిల్లా ఎస్పీగా బి.కృష్ణారావు, కృష్ణాజిల్లా ఎస్పీగా ఆర్.గంగాధర్‌రావు ,ఏలూరు జిల్లా ఎస్పీగా కె.ప్రతాప్ శివకిషోర్, పల్నాడు జిల్లా ఎస్పీగా కె.శ్రీనివాసరావు, ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్‌గా మల్లికాగార్గ్,ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏ.ఆర్.దామోదర్, కర్నూలు జిల్లా ఎస్పీగా జి.బిందు మాధవ,నెల్లూరు జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీగా అధిరాజ్ సింగ్ రానా,కడప జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్ రాజు,అనంతపురం జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ,తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్.సుబ్బారాయుడు ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీ గానూ సుబ్బరాయుడుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమీషనర్‌గా(శాంతిభద్రతలు) గౌతమీ శాలి, ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవి,డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని రఘువీరారెడ్డి, సిద్ధార్థ్, సుమిత్ సునీల్, పి.జగదీశ్, ఎస్.శ్రీధర్, సత్తిబాబు, రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హఫీజ్‌కు ఆదేశించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


... Enter to Learn – Leave to Serve ...
ANDHRA KESARI VIDYA KENDRAM
AKVK
Junior, Degree &
P.G. College
PRIVATE COLLEGE
క్రమశిక్షణాయుతమైన
విద్యకు ఖచ్చితమైన భరోసా...
Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188
ADMISSIONS
OPEN
2024-2025
INTERMEDIATE
M.P.C C.E.C
Bi.P.C H.E.C
M.E.C M.L.T
DEGREE COURSES
B.Sc B.C.A
B.Com B.A
PG COURSES
M.Sc
M.Com


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with
NAAC
ACCREDITATION
in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS
OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org








Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)